'నేను కలలుగన్న మరో ప్రపంచానికి మహిళలే మూలస్తంభాలు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 10+6 వెల: ₹ 8.00

సంపుటి: 19
సంచిక: 27

ఆదివారం 19-4-2026

పులిచింతల సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి నీరు రావడం లేదు. దిగువకు 400 క్యూసెక్కులు వదులుతున్నారు.

నిమ్మకాయల ధరలు

తెనాలి: మార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.9000, గరిష్ట ధర రూ.14,800 పలికాయి.

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

టీడీపీ విధ్వంసంపై న్యాయ పోరాటం

మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, నేలకుప్పి అప్పిరెడ్డి, మురుగుడు, అన్నాబత్తుని శివకుమార్, నజ్జిబాబు, షాతిమా తదితరులు

- కలెక్టరేట్ ఎదుట 12 గంటలపాటు అంబటి నిరాహార దీక్ష
- ఇల్లు, కార్యాలయాలపై దాడికి పాల్పడిన గూండాల అరెస్టుకు డిమాండ్
- అంబటి రాంబాబుకు సంఘీభావం తెలిపిన వైఎస్సార్ సీపీ ముఖ్య నేతలు
- అధికారంలోకి వచ్చాక వడ్డీ సహా చెల్లిస్తామని నాయకుల హెచ్చరిక

అంబటికి సంఘీభావంగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు

అంబటికి పార్టీ కండువా కప్పి దీక్షను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

పండ్ల రసం ఇచ్చి దీక్షను విరమింపజేస్తున్న మాజీ మంత్రి సుచరిత

గుంటూరు ఎడ్యుకేషన్/నెహ్రూనగర్/గుంటూరు వెస్ట్: రెడ్ బుక్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు శనివారం నిరసన నిరాహార దీక్ష చేపట్టారు. గత జనవరి 31వ తేదీన గుంటూరు సిద్ధార్థనగర్‌లోని తన ఇల్లు, కార్యాలయాలపై ఆటవికంగా భౌతికదాడికి తెగబడిన టీడీపీ గూండాలను అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట 12 గంటలపాటు నిరాహార దీక్షలో కూర్చున్నారు. శాంతియుతంగా చేపట్టిన నిరాహార దీక్షకు వైఎస్సార్ సీపీ శ్రేణులు, ముఖ్య నేతలు, ఇతర శ్రేణులు పెద్ద సంఖ్యలో కదలివచ్చారు. తనతో పాటు తన కుటుంబంపై దాడికి పాల్పడి, విధ్వంసం సృష్టించిన టీడీపీ రౌడీమూకలపై చట్ట పరమైన చర్యలను కోరుతూ, తనను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టిన పోలీసు అధికారులపై చర్యలకు డిమాండ్ చేస్తూ ఆయన తన దీక్ష ద్వారా ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. దీక్షకు మద్దతుగా ఉమ్మడి గుంటూరు జిల్లాతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కీలక నేతలు తరలివచ్చారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ.. పోలీసుల సమక్షంలో ఏడు గంటలకుపైగా కొనసాగిన దాడికి కారకులను అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. క్షమాపణ చెప్పినా తనను అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదెక్కడి న్యాయమని నిలదీశారు. ఇప్పటికైనా దాడికి కారకులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజాస్వామ్యం అపహాస్యం

ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ..... ''అంబటిపై దాడితో టీడీపీ ప్రభుత్వం మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడింది. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలపై గతంలో ఎన్నడూ ఇలా దాడులు జరగలేదు. అంబటిని పోలీసు స్టేషన్‌లో హింసించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. ఇప్పటికైనా బాధ్యులపై చర్యలు తీసుకోకుంటే పార్టీ పరంగా ఉద్యమిస్తాం.'' అని హెచ్చరించారు.

ప్రజాస్వామ్యానికి టీడీపీ తీరుతో చేటు

ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ... ''టీడీపీ పాలన ప్రజాస్వామ్య వ్యవస్థకు చేటుగా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అనేక విధాలుగా ఇబ్బందులు పెడుతున్నారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఎన్నడూ లేవు. టీడీపీ పెద్దల కనుసన్నల్లో పథకం ప్రకారం జరిగిన దాడి ఇది.'' అని తెలిపారు.

చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నారు

వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు షేక్ నూరి ఫాతిమా మాట్లాడుతూ... '' ప్రజాస్వామ్యంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న హద్దు మీరారు. చట్టప్రకారం వ్యవహరించాల్సిన పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారు. దాడి సమయంలో అంబటి రాంబాబుతోపాటు నేనూ ఉన్నాను. ఏడు గంటలపాటు భయానక వాతావరణంలో గడిపాం. బాధ్యులపై చర్యలు చేపట్టాలి.'' అని పేర్కొన్నారు.

టీడీపీ పతనం భాయం

వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు జక్కంపూడి రాజా మాట్లాడుతూ... ''ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్న వైఎస్సార్ సీపీ నేతలపై చంద్రబాబు సర్కారు అక్రమ కేసులు బనాయిస్తోంది. కక్షపూరిత వైఖరితో ఇళ్లపై దాడులకు తెగబడుతోంది. తిరుపతి లడ్డూ వ్యవహారంలో సాగిస్తున్న దుష్ప్రచారాన్ని అడ్డుకున్నందుకే అంబటిపై దాడి చేశారు.'' అని తెలిపారు.

దిగజారిన శాంతిభద్రతలు

మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ... ''రాష్ట్రంలో ఒక మాజీ మంత్రి ఇంటిపై దాడి జరగడం ఇదే ప్రథమం. ఏడు గంటలపాటు జరిగిన దాడిని రాష్ట్రం మొత్తం ప్రత్యక్షంగా చూసింది. సీఎం, మంత్రులు, అధికారులు కూడా చూశారు. రాజధానిలోనే దాడులు జరిగితే శాంతిభద్రతలు దిగజారిన పరిస్థితుల్లో ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఎవరు వస్తారు?'' అని పేర్కొన్నారు.

కాపులపై తరచూ టీడీపీ దాడులు

మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ... ''కాపులపై దాడులు టీడీపీకి అలవాటుగా మారింది. కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు దాడులకు నాయకత్వం వహించడం సిగ్గుచేటు. పోలీసుల తీరు దారుణం. కాపు రిజర్వేషన్ కోసం ఉద్యమించిన ముద్రగడ పద్మనాభంను చిత్రహింసలు పెట్టారు. టీడీపీని ప్రశ్నించినందుకే వంగవీటి రంగా హత్య, అంబటిపై దాడి జరిగాయి.'' అని తెలిపారు.

మాట్లాడితే అక్రమ కేసులా?

తాడికొండ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు మాట్లాడుతూ... ''తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే అక్రమ కేసులు పెడతామని చంద్రబాబు ప్రభుత్వం ఒక మెసేజ్ ఇచ్చింది. నన్ను 18 రోజులే కాదు... 18 నెలలు జైల్లో ఉంచినా సరే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కోసం పని చేస్తా. ప్రజా పరిపాలన మళ్లీ తీసుకొస్తాం.'' అన్నారు.

తరలివచ్చిన కీలక నేతలు

దీక్షకు మద్దతుగా వచ్చిన వారిలో మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత, వైసీపీ గుంటూరు పార్లమెంటు పరిశీలకుడు పోతిన మహేష్, పొన్నూరు, మంగళగిరి, ప్రత్తిపాడు, వేమూరు, ఏలూరు, భీమవరం నియోజకవర్గాల సమన్వయకర్తలు అంబటి మురళీకృష్ణ, దొంతిరెడ్డి వేమారెడ్డి, బలసాని కిరణ్‌కుమార్, వరికూటి అశోక్‌బాబు, మామిళ్లపల్లి జయప్రకాష్, మాజీ ఎమ్మెల్యేలు అన్నాబత్తుని శివకుమార్, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సింహాద్రి రమేష్, భీమవరం ఇన్‌చార్జి చిన్న బిల్లి వెంకట్రాయుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు, పార్టీ నాయకులు నాగార్జున యాదవ్, గులాం రసూల్, వెంకటేశ్వర్లు, మస్తాన్‌వలి, కొరిటిపాటి ప్రేమ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, మోపిదేవి శ్రీనివాసరావు, చదలవాడ శ్రీనివాసరావు, చిన్నా, అత్తోట జోసఫ్, బి.వేణుగోపాల్ రెడ్డి, గెడ్డం సుధీర్, పల్లపు మహేష్‌బాబు, జి.ప్రభు, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు బూరెల నాంచారమ్మ, జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షుడు వినోద్, మాదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి, సోషల్ యాక్టివిస్ట్ వసుంధర, హైకోర్టు అడ్వకేట్ శ్రీదేవి, జైబీం పార్టీ నేత జడ శ్రావణ్‌కుమార్, జనసేన నాయకురాలు రజని, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్యాయాన్ని ఎండగట్టడానికి నిరసన

మాజీ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ.... ''అన్యాయంగా మాజీ మంత్రి అంబటి ఇంటిపై కొన్ని గంటలపాటు మూకుమ్మడి దాడి చేసి ఆయన్ను చంపే ప్రయత్నం జరగడం వల్లే ఈ రోజు ఆయన నిరసన చేపట్టారు. చంద్రబాబు ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థ దిగజారిపోయింది. కేంద్రం ఏపీ పోలీస్ శాఖకు ఇచ్చిన ర్యాంకింగ్‌లో 36వ స్థానానికి పడిపోవడం దీనికి నిదర్శనం.'' అని తెలిపారు.

తప్పులు కప్పిపుచ్చుకొనేందుకే దాడి

మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ... '' రాష్ట్రంలో ఏ ఒక్క రంగంలోనూ ప్రజలు సంతృప్తికరంగా లేరు. విద్యార్థులు ఫీజులు పొందలేక, రైతులకు ఎరువులు, విత్తనాలు అందక, గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్నారు. సమస్యలతో అల్లాడుతున్న ప్రజలను పట్టించుకోకుండా రాజకీయ దాడులు, కక్షపూరిత చర్యలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారు.'' అని ధ్వజమెత్తారు.

బాబూ.. అధికారం శాశ్వతం కాదు

మాజీ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ... ''రాంబాబు ఇంటిపై దాడి చేసిన వారికి పార్టీలో పదవులు ఇచ్చిన చంద్రబాబు రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిస్తున్నారు. ప్రజలు ప్రత్యక్షంగా దాడిని తిలకించారు. భౌతిక దాడులకు భయపడం. రంగా హత్యతోనే నాడు టీడీపీ పతనమైంది. అంబటిపై దాడితో చంద్రబాబు పతనం మొదలైంది.'' అని పేర్కొన్నారు.

సామాన్యుడి పరిస్థితి ఏంటి?

మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మాట్లాడుతూ... ''మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపైనే దాడి చేస్తే.. ఈ రాష్ట్రంలో ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటో అర్థం కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ పాలన ఆ తరహాలో ఉంది. ప్రభుత్వ అరాచక పాలనను ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు.'' అని పేర్కొన్నారు.

దుర్మార్గాన్ని ప్రజలు సహించరు

మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత మాట్లాడుతూ... ''ప్రజాస్వామ్య దేశంలో ఇంతటి దుర్మార్గాన్ని ప్రజలు సహించరు. అన్యాయానికి గురైన ఒక మాజీ మంత్రి, సీనియర్ పొలిటిషియన్ అంబటి రాంబాబు న్యాయం కోసం వెళితే ఆయనపైనే కేసులు నమోదు చేసి జైలుకు పంపడం దుర్మార్గం. తమ పాలనలో ఇటువంటి సంఘటనలకు తావివ్వలేదు. ఈ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగమా, లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగమా ప్రభుత్వం నిర్ణయించి చెప్పాలి'' అన్నారు .

టీడీపీ నేతల ప్రోద్బలంతో దాడి

మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... ''అంబటి రాంబాబు ఇల్లు, కార్యాలయాలపై దాడులు చేసిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలి. బాధ్యతాయుతమైన కేంద్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే దగ్గరుండి దాడులు చేయించడం సిగ్గుచేటు. పైగా రాంబాబుపై తప్పుడు కేసు పెట్టి, పోలీసులతో హింసించారు. టీడీపీ ప్రభుత్వానికి చరమగీతం పలకాలి.'' అని పేర్కొన్నారు.

స్పెషల్ సినిమా చూపిస్తాం

మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ.. ''చంద్రబాబు తుపాకీ రాజ్యాన్ని నమ్ముకుని తనకు తొత్తులుగా ఉన్న పోలీసులతో దాష్టీకం చేయిస్తున్నారు. ఏకే47 వారి చేతుల్లోనే కాదని, తమ చేతుల్లోనూ పేలుతుందనే విషయం గుర్తించాలి. మా ప్రభుత్వం రాగానే స్పెషల్ సినిమా చూపిస్తాం'' అని హెచ్చరించారు.

పోలీసులు చిక్కుల్లో పడతారు

ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ.. '' టీడీపీ పాలనలో పోలీసులు నిస్సహాయులుగా ఉన్నారు. నేనూ అదే శాఖ నుంచి వచ్చాను. ప్రభుత్వాలు మారతాయి. చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చిక్కుల్లో పడతారు. బాధ్యతలను పక్కన పెడితే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. పోలీసులు ప్రభుత్వానికి తొత్తులుగా ఉండరాదు.'' అని పేర్కొన్నారు.

బాబు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

గుంటూరు ఎడ్యుకేషన్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ, డీఏలతోపాటు విద్యారంగ సమస్యలపై ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.బసవలింగారావు డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ చేపట్టిన రెండవ దశ పోరాటంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షుడు గుడిపాటి దాస్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. బసవలింగారావు మాట్లాడుతూ పీఆర్సీ కమిషన్ వేయని దుస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ఉన్నతి పాఠశాలకు గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుని తో పాటు పీఈటీ పోస్టులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. టెట్ నుంచి సీనియర్ టీచర్స్‌కి మినహాయింపు, పీఎస్ ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తున్న వారికి బదిలీలలో వారి సబ్జెక్ట్‌లో అవకాశం ఇవ్వాలన్నారు. గుంటూరు జిల్లా ఏపీజేఏసీ చైర్మన్ ఘంటసాల శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ రాష్ట్ర జీఓ కమిటీ కన్వీనర్ సయ్యద్ చాంద్ బాషా, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.నాగరాజు, ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్, జిల్లా నాయకులు పి.పార్వతీ, పి.లక్ష్మీనారాయణ, జి.శివరామకృష్ణ, వర్మా వెంకటేశ్వరావు, పచ్చల శివరామకృష్ణ, కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్లు సాయి లక్ష్మి, కె.రమేశ్, ఏపీఎన్జీవో జిల్లా కార్యదర్శి శ్యాం సుందర్ శ్రీనివాస్, నగర శాఖ అధ్యక్షుడు కళ్యాణ్, వి.కిషోర్ షా, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సిద్దిక్, బాలరాజు, వి.కిషోర్ షా, ఆదినారాయణ, రమాదేవి, విజయశ్రీ, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

అస్సెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్ : విశాఖపట్నం
డి.నెం.9-13-45/2/3/1, 5వ అంతస్తు, ఎమ్.ఎల్ వినాయగోల్డ్ సెంటర్, వి.ఐ.పి రోడ్, విశాఖపట్నం-530003.
మొబైల్ నెం.: 98312 00669

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ధార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంచనాత్మకంగా స్వాధీన అధీకృత అధికారిగారు సెక్యూర్డ్ క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డ్ క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను మరూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 08-05-2026
ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 08.05.2026, మధ్యాహ్నం 3.00 గం॥ల లోపు

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకును మొత్తం బకాయిలు : మెస్సర్స్ సాయి బాలాజీ కాటన్ ట్రేడర్స్ (ఖాతా నెం. ఋ:0195008700011534, 019500EG00000106 & 019500IL00000206)
రిజిస్టర్డు ఆఫీస్ : కేరాఫ్ ఆర్ కె జిన్నింగ్ మిల్, యన్‌హెచ్ 5 బైపాస్ రోడ్డు, ఏటుకూరు బైపాస్ రోడ్డు, గుంటూరు-522003. ప్రొప్రయిటర్ : కె.నరసింహారావు, తండ్రి: సత్యనారాయణ, డి.నెం.16-16-253, ఫస్ట్ లైన్, అలీనగర్, పాత గుంటూరు, ఆం.ప్ర.-522001
ప్రస్తుతపు చిరునామా: డి.నెం.79/1, వాలియన్ కాటన్ ఇండస్ట్రీస్, ఏటుకూరు రోడ్డు, కమ్మ శేషయ్య గ్రౌండ్, గుంటూరు-522003.
హామీదారులు: 1) పి.వెంకటేశ్వరరావు, తండ్రి: నరసింహారావు, డి.నెం.5-139/1, తురకపాలెం, పెదపలకలూరు, గుంటూరు, ఆం.ప్ర.-522005. 2) కామిశెట్టి సాంబశివరావు, తండ్రి : సత్యనారాయణ, డి.నెం.61-11-865, అలీ నగర్, 1వ లైన్, పాత గుంటూరు, చిన్న రామాలయం గుడి, గుంటూరు-522001 మిరియాల రాంబాబు, తండ్రి: వరప్రసాదరావు గారి తెలియని చట్టరీత్యా వారసులు, డి.నెం.16-13-42, పాత రామాలయం వీధి, పాత గుంటూరు-522001.
బ్రాంచ్ ఆఫీస్ : స్టేషన్ రోడ్, గుంటూరు-019500
డిమాండ్ నోటీసు తేది.: 01-08-2023 స్వాధీనత తేది : 05-10-2023
బకాయి : తేది.28-02-2026 నాటికి బకాయి రూ.69,73,310.72 పై. + తేది.01-03-2026 నుండి తదుపరి వడ్డీ మరియు తేది.01-08-2023 నుండి ఛార్జీలు & వ్యయాలు మరియు ఇతర ఖర్చులు, డిమాండ్ నోటీసు తేది తుదుపరి మీ చెల్లింపులు ఏమైనా ఉంటే మినహాయించబడును.
స్వాధీనత స్వభావం : లాంఛనాత్మక స్వాధీనం

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు

బుటమ్ నెం.1: పసుపులేటి వెంకటేశ్వరరావు (తండ్రి: నరసింహారావు) గారికి చెందిన ఆస్తి (డాక్యుమెంట్ నెం.6593/2006 ప్రకారం) : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-జిల్లా, నల్లపాడు ఎక్స్‌టెన్షన్, తురకపాలెం గ్రామం పంచాయితీ ఏరియా, నల్లపాడు గ్రామం, డి.నెం.709/బి లోని ఎ.2.59 సెంట్లు విస్తీర్ణం గల భూమి అందలి ఎ.0.45 సెంట్లు భూమి అందలి ఎ.0.32 సెంట్లు భూమి అందలి 173.94 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము యావదాస్తినకు హద్దులు : తూర్పు : రావిపాటి ఆదిశేషయ్య గారికి చెందిన ఆస్తి-31'-0", దక్షిణం : తొండేపు సాంబశివరావు గారికి చెందిన ఆస్తి-50'-6", పడమర : అంగిరేకుల సుబ్బారావు గారికి చెందిన ఆస్తి-31'-0", ఉత్తరం : పసుపులేటి వెంకటేశ్వర రావు గారికి చెందిన ఆస్తి-50'-6".
ఈ హద్దుల మధ్య 173.94 చ.గ.లు లేదా 145.44 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలము.

బుటమ్ నెం.2 : పసుపులేటి వెంకటేశ్వర రావు (తండ్రి: నరసింహారావు) గారికి చెందిన ఆస్తి (డాక్యుమెంట్ నెం.6588/2006 ప్రకారం) : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-జిల్లా, నల్లపాడు ఎక్స్‌టెన్షన్, తురకపాలెం గ్రామం పంచాయితీ ఏరియా, నల్లపాడు గ్రామం, డి.నెం.709/బి లోని ఎ.2.59 సెంట్లు విస్తీర్ణం గల భూమి అందలి ఎ.0.90 సెంట్లు భూమి అందలి ఎ.0.28 సెంట్లు భూమి అందలి 196.38 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము యావదాస్తినకు హద్దులు: తూర్పు: రావూరి వెంకట సుబ్బారావు గారికి చెందిన ఆస్తి-35'-0", దక్షిణం: పసుపులేటి వెంకటేశ్వర రావు గారికి చెందిన ఆస్తి-50'-6", పడమర : ప్రసాదరావు మరియు సుబ్బారావు గార్లకు చెందిన ఆస్తి-35'-0", ఉత్తరం: అమ్మకందారునిచే రోడ్డు కొరకు విడిచిపెట్టబడిన 20 అ.లు వెడల్పు రోడ్డు-50'-6".
ఈ హద్దుల మధ్య 196.38 చ.గ.లు లేదా 164.20 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలము.

రిజర్వు ధర: రూ.28,50,000/- ధరావత్తు : రూ.2,85,000/-
బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

సెక్యూర్డ్ రుణదారులకు తెలిసిన మేరకు గల ఋణ వివరాలు : బ్యాంక్ రికార్డుల ప్రకారం ఋణభారములు లేవు.

ఇ-వేలం నియమ నిబంధనలు :
1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై' విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన చిత్రమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://baanknet.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.08-05-2026, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసీ చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 18-04-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్

ప్రతి నీటి బొట్టును ఒడిసిపడదాం

జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ

ఫిరంగిపురం: ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలని జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ అన్నారు. మండలంలోని హౌస్ గణేష్‌పాడులో జలధార-జలహారతి, స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. జలధార, జలహారతిలో భాగంగా గ్రామంలోని చెరువు వద్ద పనులకు కొబ్బరికాయ కొట్టి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం వందరోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. ప్రతి చెరువు నీటితో నిండి ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. జలవనరులు మనిషి మనుగడకు దోహదం చేస్తాయని చెప్పారు. వాటిని భావితరాలకు అందించాల్సిన వనరు అని తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం వాటర్, పాజిటివ్ ఆంధ్రా థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సాయికాంత్ వర్మ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజినీర్ వెంకటరత్నం, నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ ఇంజినీర్ వి.శంకర్, జిల్లా పంచాయతీ అధికారి బీవీ నాగసాయి కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజినీర్ కె.కల్యాణ చక్రవర్తి, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ సాయికాంత్ వర్మ

'బడి పిలుస్తోంది..' పెద్దఎత్తున నిర్వహించండి

గుంటూరు వెస్ట్: బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శత శాతం పిల్లలు ప్రభుత్వ బడిలో నమోదు అయ్యే విధంగా కార్యక్రమాన్ని విజ